నమస్తే తెలంగాణ
# జనగామ
10 | శనివారం 11 మే 2024 | JANAGAON



కమలాపూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న కేటీఆర్, పక్కన కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

## నయా పైసా తేని బండికి ఓటెందుకేయాలె..

– బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి

ఐదేళ్లు ఎంపీగా ఉండి కరీంనగర్‌కు నయాపైసా పనిచేయని బండి సంజయ్‌కి ఓటెందుకు వేయాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో నలుగురు ఎంపీలు ఉన్నా ఒక్క నవోదయ పాఠశాల కూడా తీసుకురాలే. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమ తీసుకురాలేదన్నారు. 2014లో ఎంపీగా ఉన్నప్పుడు తాను కరీంనగర్ స్మార్ట్‌సిటీ కోసం వెయ్యికోట్ల నిధులు తెచ్చానని చెప్పారు.



నృత్యం చేస్తున్న కళాకారులు



కమలాపూర్ కేటీఆర్ రోడ్‌షోలో 'కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే' అంటూ చేతులెత్తి నినదిస్తున్న ప్రజలు

## ఎంపీగా గెలిచి బండి సంజయ్ ఒక్కపనైనా చేసిండా?

ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క పనైనా చేసిండా? నియోజకవర్గంలో ఒక్క శిలాఫలకమైనా ఉందా? ఏమన్నంటే మోడీ దేవుడంటడు ఒక్క బడైన, గుడైన కట్టిండా అని కేటీఆర్ ప్రశ్నించారు. తెల్లారి లేస్తే హిందు, ముస్లిం అంటాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. రేషన్ బియ్యంలో పసుపు కలిపి గ్రామాల్లో రాముని తలంబ్రాలు అయోధ్య నుంచి వచ్చినయని ప్రజలను మోసం చేసి దేవుని పేరుతో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే బీజేపీ వాళ్లకే ఉంటడా? కేసీఆర్ యాదగిరిగుట్టలో బ్రహ్మాండమైన లక్ష్మీ నర్సింహస్వామి గుడిని నిర్మించాడని, ఐదేళ్లలో ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణం పూర్తి చేయించని దద్దమ్మ బండి సంజయ్ అని ధ్వజమెత్తారు. బీజేపీ పుట్టి నలభై ఏళ్లు అయ్యిందని ఆ పార్టీ చెబితేనే మనం దేవుళ్లను మొక్కినమా? ఇండ్లలో పోచమ్మ, మైసమ్మకు మొక్కుతలేమా? రాముడు అందరికి దేవుడు బీజేపీ వాళ్లకే కాదన్నారు. అందరం మొక్కుతున్న రాముడు ఏమైన బీజేపీ వాళ్లకు ఓటు వేయాలని చెప్పుతున్నడా? రాముడి పేరు వాడుకుంటున్న మోసగాళ్లు బీజేపీ నాయకులు. ప్రధాని నరేంద్రమోదీ రూ. 30లక్షల కోట్లు దోచుకున్నడని.. కాదని బీజేపీ నేతలు బండి, ఈటల, కిషన్‌రెడ్డిలు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సవాల్ విసిరారు. బీజేపీని గెలిపిస్తే నల్లధనం వెనక్కి తీసుకొచ్చి పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తానని, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని చెప్పిన మోదీ ఇచ్చిండా ఆలోచన చేయాలన్నారు.

## కేటీఆర్ రాకతో ఫుల్ జోష్

కేటీఆర్ రోడ్‌షోతో కమలాపూర్ గులాబీమయమైంది. కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్ తరపున ప్రచారం చేసేందుకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఘన స్వాగతం పలికారు. వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు ర్యాలీగా బయల్దేరి కమలాపూర్‌కు భారీగా చేరుకున్నారు. కేటీఆర్ తన ప్రసంగంలో కేసీఆర్ గురించి ప్రస్తావించినప్పుడు నినాదాలు చేస్తూ ప్రతిస్పందించారు. చేతులెత్తి గట్టిగా జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. రోడ్‌షోకు అశేష జనం తరలిరావడంతో సభ సక్సెస్ కాగా, బీఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్ కనిపించింది.

## కేసీఆర్ ఉన్నప్పుడు బాగున్నదా?

# ఇప్పుడు బాగున్నదా?

### ఎవరు మోసగాళ్లో, ఎవరు పనిమంతులో గుర్తించాలి

- 2014లో బడే భాయ్ మోదీ.. 2023లో చోటేభాయ్ రేవంత్‌రెడ్డి మోసం
- బండి సంజయ్ ఒక్క గుడైనా, బడైనా కట్టించిండా?
- బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- కమలాపూర్ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కమలాపూర్, మే 10 : 2014లో బడే భాయ్ మోదీ.. 2023లో చోటేభాయ్ రేవంత్‌రెడ్డిలు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని.. ఎవరు మోసగాళ్లో, ఎవరు పనిమంతులో గుర్తించి ఓటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కోరారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఏర్పాటుచేసిన రోడ్‌షోలో కరీంనగర్ బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి మహిళలకు రూ.2500, రైతులకు 2లక్షల రుణమాఫీ, 500 బోనస్ అన్నడు ఇచ్చిండా? అని ప్రజలను ప్రశ్నించగా ఇవ్వలేదంటూ సమాధానమిచ్చారు. ఊసరవెల్లి రంగులు మారిస్తే రేవంత్‌రెడ్డి తారీఖులు మారుస్తుండని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తానని ఎందుకు చేయలేదని అడిగిన ఆయన 'కేసీఆర్ ఉన్నప్పుడు బాగున్నదా? ఇప్పుడు బాగున్నదా చెప్పాలని ప్రశ్నించగా.. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేనంటూ చేతులెత్తి గట్టిగా నినాదాలు చేశారు. ఈ నెల 13న కారు గుర్తుకు ఓటేసి వినోద్‌కుమార్‌ను గెలిపిస్తే వలపటెద్దులాగ వినోద్, దాపటెద్దులాగ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిలు ఇద్దరు మీకు అందుబాటులో ఉండి పనిచేస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారదాసు లక్ష్మణ్‌రావు, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ రాణి, జడ్పీటీసీ కల్యాణి, సింగిల్‌విండో చైర్మన్ సంపత్‌రావు, తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, నాయినేని తిరుపతిరావు, నవీన్‌కుమార్, లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.



కేటీఆర్ రోడ్‌షోలో ఉత్సాహంగా నృత్యం చేస్తున్న మహిళలు



తొర్రూరులో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌కు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

## పార్లమెంట్‌లో కొట్లాడేది బీఆర్ఎస్సే

- సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మోసపు కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- అబద్ధపు హామీలతో మరోసారి వంచించే ప్రయత్నం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- తెలంగాణ అభివృద్ధి కోసం గళ మెత్తుతా
- తొర్రూరు, పర్వతగిరి రోడ్‌షోల్లో సుధీర్‌కుమార్

తొర్రూరు/పర్వతగిరి, మే 10 : పార్లమెంట్‌లో మన హక్కుల కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు బీఆర్ఎస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ శుక్రవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, వరంగల్ జిల్లా పర్వతగిరిలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా తరలివచ్చి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఉద్యమ నాయకుడు సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు బాధపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా, దేవుళ్లపై ఒట్లు పెడుతూ మరోసారి నయవంచన చేసి ఓట్లు దండుకోవాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను ఓడించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. 30 నుంచి 50వేల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు తథ్యమని, అన్ని సర్వేలు కూడా ఇదే చెబుతున్నాయని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు 15వేల మెజార్టీ ఖాయమని ప్రకటించారు. అభ్యర్థి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ఆడుగుజాడల్లో తెలంగాణ అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గళమెత్తుతానన్నారు. మోసపూరిత కాంగ్రెస్, తెలంగాణకు ఏ మాత్రం సహకరించని బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పార్టీ ఎన్నికల పరిశీలకుడు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ బీఆర్ఎస్ వరంగల్ అభ్యర్థి సుధీర్ కుమార్ నిఖార్సయిన తెలంగాణవాది అని, ఆయనకు ప్రజలు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీలు మంగళపల్లి శ్రీనివాస్, జ్యోతిర్మయి సుధీర్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, బిల్లా సుధీర్‌రెడ్డి, పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య, అనిమిరెడ్డి, రంగు కుమార్, రామచంద్రయ్యశర్మ, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, నలమాస ప్రమోద్, జైసింగ్‌నాయక్, పర్వతగిరి ఎంపీపీ కమలా పంతులు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఎం భిక్షపతి, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యుగేంధర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## కాంగ్రెస్‌ను నమ్మితే

# మళ్లీ మోసపోవుడే



- ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి
- కేసీఆర్ ఉన్నప్పడే బాగుండే అనేటోళ్లు కారు గుర్తును మర్చిపోవద్దు
- క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించండి
- జనగామ రోడ్‌షోలో ఎమ్మెల్యే పల్లా

జనగామ, మే 10 (నమస్తే తెలంగాణ) : ఝూటాకోర్ మాటలతో నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ నమ్మితే మోసపోవుడేనని.. ఎంపీ ఎన్నికల్లో ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశానికి మద్దతుగా జనగామ ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'బస్సు ఫ్రీ, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, రైతులకు రూ.15వేలు, ఆడబిడ్డలకు రూ.2,500, పింఛన్ రూ.4వేలు, రూ.2లక్షల రుణమాఫీ, ధాన్యానికి రూ.500 బోనస్' అంటూ రేవంత్‌రెడ్డి ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారని, అవన్నీ అమలయ్యాయా.. అని ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో లక్షన్నర మంది ఆడబిడ్డల పెండ్లిళ్లు అయినయి.. అంటే రేవంత్‌రెడ్డి లక్షన్నర తులాల బంగారం ఆడపిల్లలకు బాకీ ఉన్నాడని అన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని దద్దమ్మలు ఏ మొఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఊసరవెల్లి సిగ్గుపడేలా రుణమాఫీపై రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడని, పంద్రాగస్టుకు తప్పకుండా చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ కొత్త హామీలు ఇచ్చే ముందు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకానందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనేటోళ్లు కారు గుర్తును మరిచిపోవద్దన్నారు. క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జనగామ మార్కెట్‌లో రైతులు అరిగోస పడ్డరు.. ముఖ్యమంత్రి చెప్పినా ధాన్యానికి ముష్టి 30 రూపాయలు పెంచారు.. నేను చెప్పితే రూ.400 పెంచారు.. కావాల్సిన నీళ్లు, కరెంట్ ఉన్నా కూడా రిజర్వాయర్లలో నీళ్లు నింపలేని అసమర్థ, చేతకాని ప్రభుత్వం వల్ల పంటలు ఎండిపోయాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చాక పథకాలన్నీ గోవిందా.. సైకోగాళ్లు, రాక్షసులే పేగులు తీసి మెడలో వేసుకుంటారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నది.. వాళ్లూ మేము ఒక్కటైతే కవిత అరెస్టు అయ్యేనా? ప్రజలు ఆలోచించాలన్నారు. బీజేపీ బడా కార్పొరేట్ సంస్థల గురించి మాత్రమే ఆలోచించిందని, రూ.14లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిందని, పేదలకు మాత్రం ఒక్క రూపాయి కూడా మాఫీ చేయకపోగా నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతుల ఉసురు పోసుకుందన్నారు.



జనగామ రోడ్‌షోకు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

### కొమ్మూరిని ప్రజలు ఛీ కొట్టారు

'జనగామ ప్రజలు ఛీకొట్టిన వ్యక్తి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి.. ఆయన నన్ను దొంగఓట్లతో గెలిచాడని గోబెల్స్ ప్రచారం చేస్తున్నడు.. గతంలోనూ పొన్నాల లక్ష్మయ్యపై ఇదే రకమైన ప్రచారం చేసిండు.. మీ ఊర్లో.. మీ వార్డులో ఎవరైనా దొంగ ఓట్లు వేశారా? చెప్పండి..' అంటూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజలను ప్రశ్నించారు. ప్రతిరోజు జనగామలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సొంత దవాఖానలో ఇప్పటికే 6500మందికి ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్న తనపై అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. తాను ఎమ్మెల్యే కాక ముందే జనగామ పట్టణానికి రూ.కోటి నిధులు తెచ్చానని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగానే మరో రూ.25కోట్ల నిధుల జీవో తెచ్చిన.. తాను తెచ్చిన నిధులకు టెండర్ అయిందన్నారు. ఎన్నికల తర్వాత పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రజల మధ్యే ఉంటా.. ప్రభుత్వంతో కొట్లాడి పనులు తీసుకొస్తా.. నేను గడ్డిపోసను గట్టిపోసను అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఒంటిపై బట్టలు మార్చినట్లు పార్టీలు మార్చి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి పిచ్చి పట్టిందని, సిగ్గూశరం లేకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బీసీ బిడ్డ క్యామ మల్లేశం పేదల కష్టాలు తెలిసిన మనిషని భారీ మెజార్టీతో ఆయనను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ 12 సీట్లు గెలవబోతున్నదని, బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు కర్రె శ్రీనివాస్, బండ పద్మ, అనిత, సుధ పాల్గొన్నారు.